క్లుప్తంగా

8 నామినేషన్ల స్వీకరణ

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ ఎన్నికల్లో భాగంగా బుధవారం అధికారులు నామినేషన్లు స్వీకరించారు. ఎస్సీ స్థానానికి పోనాపు శ్రీనివాస్, మహిళా రిజర్వ్ స్థానానికి కర్నాటి భార్గవి, పిల్లలమర్రి అర్చన, జనరల్ స్థానాలకు తడక రమేశ్, గోలి యాదగిరి, బోడ దయానంద్, రాపోలు జ్ఞానేశ్వర్, పిల్లలమర్రి నరేందర్ నామినేషన్లు వేసినట్లు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి గోలి యాదగిరి తెలిపారు. గురువారంతో నామిషన్ల గడువు ముగుస్తుందని పేర్కొన్నారు. ఈనెల 21న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బొమ్మలరామారం(తుర్కపల్లి) : బీసీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న బీసీల మహాధర్నా వాల్‌పోస్టర్‌ను తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు సీతారాజు యాదవ్,గుంటి గణేష్, సోమల కర్ణాకర్, మేకల పాండు, మల్లేష్, గుండె బోయిన రమేష్, రాసాల ఐలేష్ యాదవ్, కానుగంటి భాను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద వ్యక్తిని పోలీసులకు అప్పగింత

భువనగిరి క్రైం: మండలంలోని అనాజిపురం గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని బుధవారం గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వివరాలు.. భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన మాకోళ్ల మారప్ప బుధవారం అనాజిపురం గ్రామంలోని ఓ ఇంట్లో చొరబడగా.. చుట్టుపక్కల గమనించి పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. అతడు మద్యం మత్తులో ఇంట్లోకి చొరబడినట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. అనంతరం మాకోళ్ల మారప్పను అతని భార్యకు అప్పజెప్పారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం): ఈ నెల 15,16 తేదీల్లో భువనగిరిలో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు మల్లేల శ్రీశైలం, రాచమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీలకు పనిముట్లు అందించాలి

మోటకొండూర్ : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పనిముట్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం చెల్లించాలన్నారు. కూలీలకు జాబ్‌కార్డులతో పాటు వ్యవసాయ అనుబంధ రంగంలోని పనులను చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో చెక్క ర జిత, దండు ఉపేందర్, కళ్యాణి, అర్చన, వెంకటమ్మ, చంద్రయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని చేనేత సహకార సంఘంలో చోటుచేసుకుంటున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నించిన తమపై దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు చేనేత సంఘం కార్మికులు బుధవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డితోపాటు పోలీస్‌స్టేషన్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గోశిక స్వామి, గుర్రం నర్సింహ, వనం ధనుంజయ్య, గోశిక రవి, భిక్షపతి, గోశిక పురుషోత్తం, లక్ష్మీనర్సింహ, నరహరి, యాదగిరి పాల్గొన్నారు.

బుగ్గ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న బుగ్గ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి బుధవారం దేవాలయ కమిటీ అధ్యక్షుడు బాత్క కందయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాలయానికి స్థల దాత దివంగత మెరుగు మల్కయ్య కుమారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, లింగయ్య, పర్వతాలు, చిన్న కొమురయ్య, శెట్టి లింగస్వామి, గజ్జి మల్లేశ్ పాల్గొన్నారు.

ఘనంగా గీతా జ్ఞానయజ్ఞం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలో దయానంద గీత సత్సంగ సమితి ఆధ్వర్యంలో బుధవారం గీతా జ్ఞాన యజ్ఞాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదాద్రి ఆశ్రమ వ్యవస్థాపకుడు వర్కాల చంద్రశేఖర్, దయానందస్వామిజీ, రాధనంద మాతాజీ, శంకరనందా స్వామిజీ, జయనందాస్వామిజీ, పూర్ణనందాస్వామిజీ, శ్రీ విజ్ఞాన వివేకానంద సత్యనారాయణ రాజయోగీ, మాడా కృష్ణమూర్తి శర్మలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

బొమ్మలరామారం : మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌చా రికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, బ్రహ్మచారి,లక్ష్మయ్య, కిష్టయ్య, ఎల్లయ్య, పున్నమ్మ, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు

- గుంతలమయంగా జటంగిబావి, కొమ్మ్మారిబావి గ్రామాలకు వెళ్లే రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



కంకరతేలి అధ్వానంగా మారిన జటంగిబావి, కొమ్మ్మారిబావి గ్రామాలకు వెళ్లే రోడ్డు

మోత్కూరు : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామ పరిధిలోని శివారు గ్రామాలైన జటంగి బావి, కొమ్మ్మారి బావి గ్రామాలకు వెళ్లే రోడ్డంతా గుంతలమయంగా మారింది. జటంగిబావి, కొమ్మ్మారిబావి నూతనంగా ఏర్పడిన మోత్కూరు మున్సిపాలిటీలో విలీనమయ్యాయి. అయితే పాటిమట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్మశాన వాటిక నుంచి కొమ్మ్మారిబావి, జటంగి బావి గ్రామాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ రోడ్డే దిక్కు. కానీ కంకర తేలిన రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులైతే నిత్యం ఏదో చోట పడిపోయి గాయాల పాలవుతున్నారు.

మరమ్మతులు కరువు

పాటిమట్ల గ్రామపంచాయతీ నుంచి సుమారు 4కిలో మీటర్ల దూరం గల ఈ మార్గంలో దశాబ్దాల క్రితం 2 కి.మీ. మెటల్ రోడ్డు, మరో 2 కి.మీ. ఫార్మేషన్ రోడ్డు వేశారు. అప్పటి నుంచి ఎలాంటి మరమ్మతులకు చేపట్టకపోవడంతో నాలుగు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర తేలి అధ్వానంగా మారింది. ఈ రోడ్డు దెబ్బతిని సంవత్సరాలు గడుస్తున్నా మరమ్మతులకు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపడం లేదు. వర్షాలు కురిస్తే ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించడం కష్టతరం అవుతుందని ప్రజలు వాపోతున్నారు. రోడ్డంతా అధ్వానంగా తయారవడంతో గ్రామాలకు వచ్చే ప్రైవేట్ స్కూల్ బస్సులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా గుంతలమయంగా మారిన రోడ్డుకు చందాలు వసూలు చేసుకుని మొరం పోయించుకుంటున్నామని పలువురు వాపోతున్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యకర్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డు వేయించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

మొరం పోయించుకుంటున్నాం



మున్సిపాలిటీ పరిధిలోని జటంగిబావి, కొమ్మ్మారిబావి శివారు గ్రామాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చిన్న చూపు చూస్తున్నారు. దశాబ్దాల కాలంగా ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో గుంతలమయంగా మారింది. ప్రతి ఏటా రెండు గ్రామాల చందాలు వేసుకుని మొరం పోయించుకుంటున్నాం.

– జటంగి మల్లేష్, జటంగిబావి

ఇబ్బందులు పడుతున్నాం

కంకరతేలి గుంతలమయంగా మారిన రోడ్డుపై ప్రయాణించ లేక ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు దుస్థితిపై ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రతి ఎన్నికల్లో నాయకులు హామీ ఇస్తూ మమ్మల్ని మభ్య పెడుతున్నారు. వానా కాలంలో బురదమయంగా మారి కాలి నడకన ప్రయాణించలేని పరిస్థితి ఉంటుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డు వేయాలని కోరుతున్నాం

– జటంగి పద్మ

ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తా



మున్సిపాలిటీ పరిధిలోని జటంగిబావి, కొమ్మ్మారిబావి గ్రామాలకు వెళ్లే రోడ్డు పరిస్థితిని ఎమ్మెల్యే మందుల సామేల్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహా రెడ్డి దృష్టికి తీసుకెళ్తాను. వారితో చర్చించి మున్సిపల్ నిధుల నుంచి సీసీ రోడ్డు వేయించేందుకు కృషి చేస్తా.

– సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్

రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్ : రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం సింగిల్‌విండో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం ప్రస్తుతం రూ. 8కోట్ల టర్నోవర్‌తో నడుస్తుందన్నారు. పంట రుణాన్ని లక్ష నుంచి 2లక్షలకు పెంచాలని, సంఘం గోదాంపై ఆడిటోరియం నిర్మించాలని ఎస్.లింగోటం గ్రామంలో గతంలో ఉన్న సొసైటీని తిరిగి పునరుద్ధరించాలని తీర్మాణాలు చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, దూర్క కృష్ణ, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, సప్పిడి వెంకట్‌రెడ్డి, బాతరాజు సాయిలు, దొడి బాలరాజు, దుబ్బాక శ్రీధర్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ రెడ్డి, రమేష్, బాతరాజు సత్యం, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, ఇందిర పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. వానా కాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు పెట్టుబడి సాయం నిధులు అందజేయాలన్నారు. అనంతరం ఇటీవల పార్టీ సభ్యత్వాలు తీసుకున్న కార్యకర్తలతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడరు రాంరెడ్డి, వడ్డేపల్లి యాదగిరి, పొనమోని కృష్ణ, ఎలగందుల రాజయ్య, మల్లయ్య, కడవేరు అనసూయ, వెంకటేశ్, రాపోలు వెంకటనారాయణ, మర్రి సోమయ్య, సయ్యద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల పరిశీలన



ఆలేరులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వివిధ శాఖల అధికారులు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ నూతి రమేష్

వలిగొండ : అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సామ రాంరెడ్డితోపాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు నీటి పారుదల అధికారుల నిర్లక్ష్యంతో సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. భీమలింగం కత్వకు పడిన గండ్లను పూడ్చే ప్రయత్నం ఎందుకు చేస్తాలేరని అధికారులను ప్రశ్నించారు. భీమలింగం కాల్వలో పూడిక, గుర్రపుడెక్కాకు పేరుకుపోయి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరందని దుస్థితి నెలకొందని వాపోయారు. మల్లేపల్లి చెరువుకు పడ్డ గండ్లను పూడ్చి సంవత్సరాలు గడుస్తున్న బిల్లుకు మోక్షం లేదని, భీమా లింగం కాల్వ సమస్యల పై భువనగిరి లోని నీటిపారుదల శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, డీఈ శ్రీనివాస్, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



వలిగొండ: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ : మండల కేంద్రంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో రిపేరింగ్ కేంద్రం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేసి రైతుల బాధలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు,మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, గాజుల ఆంజనేయులు, కందడి సత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్, వాకిటి వెంకట్ రెడ్డి, కొండే కిష్టయ్య, కర్ణ కంటి యాదయ్య, కవిడే సురేష్, దుబ్బ లింగం,భీమనబోయిన జంగయ్య, చీర్క మల్లారెడ్డి,దయ్యాల సత్యరాములు పాల్గొన్నారు.

చేనేత పథకాలను అమలు చేయాలి



సమావేశంలో పాల్గొన్న పద్మశాలీ సంఘం నాయకులు

మోత్కూరు : గతంలో ఉన్న చేనేత పథకాలను అమలు చేయాలని పద్మశాలి సంఘం మోత్కూరు పట్టణ అధ్యక్షుడు కూరపాటి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం గతంలో ప్రవేశ పెట్టిన త్రిఫ్ట్ పథకం, హారమ్ సబ్సిడీ, చేనేత మిత్ర పథకాలను అమలు పరచాలని కోరారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వంగరి రాములు, ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య, సహాయ కార్యదర్శి రమేష్, డైరెక్టర్ జోగు రామచంద్రం, శ్రీను పాల్గొన్నారు.

కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహించాలి

గుండాల : పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహించాలని ఎంపీపీ ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. బుధవారం మండలంలోని పాచిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీకి మధ్యాహ్నం తాళం వేసి ఉండడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శులు మధ్యాహ్నం విధులకు గైర్హాజరైతే చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట అంబాల ఎంపీటీసీ పొన్నగాని మహేష్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలకు అనుమతులు లేవు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు విద్యా శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఎంఈఓ వీపూరి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అను మతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 14న నిర్వహించనున్న స్వామివారి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, వెంకటేష్, బింగి రమేష్, బల్ల యాదేష్, హరీష్, సామల భాస్కర్, పరమేష్, డొంకెన భాస్కర్ గౌడ్, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన నాయకులు



సంత్ సేవాలాల్ చిత్రపటాన్ని అందజేస్తున్న లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు

భువనగిరి: పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను బుధవారం హైదరాబాద్‌లో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా భూక్య సంతోష్ నాయక్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.సంత్ సేవాలాల్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భూక్య సుశీల, నాయకులు శ్రీహరి నాయక్,రాజు, ప్రవీణ్, రమేష్, క్రాంతి, అరుణ్, నరేష్, నరేందర్, భాస్కర్, గంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశంకు సన్మానం

రామన్నపేట: పశు గణాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న గోపాలమిత్రలకు రూ 7.36కోట్ల పీఆర్సీ బకాయిలను విడుదల చేయడం పట్ల ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంకల మల్లేశం హర్షం వ్యక్తం చేశారు. బకాయిల విడుదలకు కృషి చేసిన గోపాల మిత్ర సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో బుధవారం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాలమిత్రలు ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన గోపాలమిత్రలు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూరు : విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



భువనగిరి : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



భూదాన్‌పోచంపల్లి : జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న విద్యార్థులు



యాదగిరిగుట్ట : జెడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతులకు హాజరైన విద్యార్థులు

మోత్కూరు : విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. మోత్కూరు జెడ్పీ పాఠశాలలోనే చదువుకున్నానని పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం లక్ష రూపాయల విరాళం అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంఈఓ శ్రీధర్, ప్రైమరీ పాఠశాల హెడ్ మాస్టర్ ఆర్.రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కమిషనర్ సి.శ్రీకాంత్, జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

భువనగిరి : కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాగాయత్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, ప్రధానోపాధ్యాయులు సీహెచ్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయం

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆయన పాఠ్య, నోట్ బుక్స్, యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, డీఈ శ్రీనివాస్, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సుంకోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి అన్నారు. బుధవారం మండలంలోని బస్వాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆమె పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా అనాజీపురం పాఠశాలలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మల్లేశం, బొల్లెపల్లి అశోక్, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, ఎన్.అండాలు, పోరెడ్డి రంగయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మండలవ్యాప్తంగా బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. పట్టణంలోని గోశాలలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా చేపట్టిన పనులను ప్రధానోపాధ్యాయులు పరిశీలించారు. కోతులు పాఠశాల వరండాలోకి రాకుండా ఉండేందుకు జాలీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా బుధవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో నూతన అడ్మిషన్లను స్వీకరించారు. మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ బ్రోచర్‌ను ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ సుజాత, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కోరె బీరప్ప, ప్రధానోపాధ్యాయులు అరవిందరాయిడు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలవ్యాప్తంగా బుధవారం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మండలంలోని 18 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా మొదటి రోజు విద్యార్థులు పూర్తి స్థాయిలో రాలేదు. అలాగే పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తి కాకపోవటంతో విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు.

అడ్డగూడూరు : మండలవ్యాప్తంగా బుధవారం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం 24 పాఠశాలలుండగా మొదటి రోజు 431 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ దర్శనాల అంజయ్య విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేత

చౌటుప్పల్ : వేసవి సెలవులు ముగియడంతో మండల వ్యాప్తంగా బుధవారం పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలోని చౌటుప్పల్, లింగోజిగూడెం, తంగడపల్లి గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కొయ్యలగూడెం గ్రామంలోని పాఠశాలను ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డిలు సందర్శించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు.

రాజాపేట : మండల వ్యాప్తంగా బుధవారం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. ఆ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. నెమిల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ సందర్భంగా విద్యార్థులకు ఎంపీటీసీ రాజిరెడ్డి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని చిన్నకందుకూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లిక్కి జానకి అన్నారు. బుధవారం మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో పాఠశాల పునఃప్రారంభం వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిశంకర్, వెంకటేశం పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా బుధవారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించారు. అనంతరం గ్రామాల్లో బడిబాట ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల నోడల్‌అధికారి గవ్వా జ్యోతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, యాదగిరి, కుమారస్వామి, ఆర్.నాగేష్, ప్రద్యుమ్నాచారి, జాన్ ఆఫ్ఘన్, తిరుమల్‌రెడ్డి, ఆనందరావు, నిర్మల పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రారంభమయ్యాయి. పోచంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 335 మందికి గాను 113 మంది, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 7వ తరగతిలో కేవలం ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారు.

ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసస్వామి, మండల నోడల్‌అధికారి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, అనిత, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారావు,రాధారాణి, బాలగంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ గుత్త ఉమాదేవిప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు. మంచినీటి నల్లాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాలయ్య, పాఠశాల హెచ్‌ఎం సుమిత్ర, ఏపూరి సతీష్, మందుగుల భాలకృష్ణ, చంద్రారెడ్డి, నాగరాజు, వెంకటేశం, నవీన్,సాయికిషోర్, కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవిక, ఎంఈఓ శ్రీధర్, ఎంఎన్ఓ చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అన్నెపర్తి మమత, ఉపాధ్యాయులు మెర్సిగ్రేసి, హరిత, జగన్, రవి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని వెల్మజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, నర్సిరెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



రాజాపేట : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు



భువనగిరి రూరల్ : బస్వాపురంలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ